సంపుటం 18 సంచిక 106

రిజిస్టరు నెం. H 45 స్థాపితము 1925

గోలకొండపత్రిక

21-4 1960 హైదరాబాదు గురువారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఎ.

4 పేజీలు 7 నయాపైసలు

ప్రభుత్వఉద్యోగి బర్తరఫ్‌పై కోర్టుతీర్పు

హైదరాబాద్, ఏప్రిల్ 20

నిర్మల్ తాలూకా తహసీల్ ఆఫీసులో పనిచేసే అహ్మదలీ అను నర్థనవీస్‌ను ఉద్యోగంనుండి తొలగిస్తూ ప్రభుత్వముచేసిన ఉత్తర్వును కొట్టివేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజనుబెంచి నేడు తీర్పుఇచ్చినది.

ఉద్యోగ విధుల నిర్వహణలో కొన్ని అవకతవకలు చేశాడన్న ఆరోపణపై ఆదిలాబాద్ జిల్లాకలక్టరు ఈతన్ని బర్తరఫ్ చేశాడు. అహ్మదలీ దీనిపై రెవిన్యూబోర్డుకు అపీల్ చేసుకోగా అది నిరాకరింపబడటంవల్ల హైకోర్టుకు రిట్ దాఖలుచేసుకొన్నాడు.

వేతనాల సంస్కరణలు-ప్రభుత్వానికి సలహా

హైదరాబాద్, ఏప్రిల్ 20

ప్రభుత్వం భూస్వాములతో సంప్రదించి భూసంస్కరణలను బ్యాంకు యజమానులతో సంప్రదించి బ్యాంకు సంస్కరణలను అమలుజరుపుతున్నది. మన దేశంలో సోషలిజంవైపు పురోగమిస్తున్నందున పనివారలను సంప్రదించి వేతనాల సంస్కరణలను ఎందుకు ప్రవేశపెట్టరాదు" అని డాక్టర్ రాజబహద్దుర్ గౌర్ ఎం.పి. నేడు అఖిలభారత బ్యాంకు ఉద్యోగుల సంఘ 11 వవార్షిక సభల సందర్భంగా పేర్కొన్నారు.

రు. 63 లక్షల మేరకు ఎక్సైజు పన్నుల్లో మినహాయింపు



ఇండియా-చైనా సరిహద్దు వివాదంగూర్చి ఆరురోజులపాటు భారతప్రధానితో సంప్రదింపుల నిమిత్తం ఈనెల 19 న చైనాప్రధాని చౌఎన్ లై ఢిల్లీకి వచ్చారు. పాలం విమానాశ్రయంలో వీరికి స్వాగతం ఇవ్వబడినప్పటిదృశ్యం

ట్రాక్టర్లు, కొన్నిరకాల సరకులు, ఫిల్ముల్లపై

లోకసభలో శ్రీమురార్జీ దేశాయి ప్రకటన

ఢిల్లీ, ఏప్రిల్ 20

సాలుకు రు. 33 లక్షల మేరకు ఎక్సైజు పన్నులో మినహాయింపుచేస్తూ నేడు లోకసభలో కేంద్రఆర్థిక మంత్రి మొరార్జీ దేశాయి తన పన్నుల ప్రతిపాదనల ప్రకటించారు.

వ్యావసాయికపు పనులకు వినియోగమయ్యే ట్రాక్టర్ లను పూర్తిగా ఎక్సయిజుపన్నునుండి మినహాయిస్తూ నేడుఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయి ప్రకటించారు.

అలాగే బాలలచలనచిత్రాలు విద్యా ప్రచారకచిత్రాలుకూడా పన్నునుండి మినహాయించ బడినాయి.

పదిహేను హార్స్‌పవర్ మోటారు కార్ల మీద -20 హార్స్‌పవర్ కుమించకుండా ఉండాలి- ఎక్సయిజు పన్ను కూడా కారు ఒక్కింటికి 3 వేలనుండి వెయ్యిరూపాయలకు తగ్గించబడుతుందని ఆర్థికమంత్రి ప్రకటించారు.

సైకిళ్ళు, ఫ్రిఫ్లిల్స్, రిమ్ములు చిన్నయెత్తున ఉత్పత్తిచేసే వారి పట్ల నైతే వాటిఉత్పత్తి 1500 ఫ్రిఫ్లిల్స్‌కు వెయ్యిరిమ్ములకు మించకుండాఉంటే ఫయినాన్స్‌బిల్లులో ప్రతిపాదించబడిన పన్నులో సగంపన్నుమాత్రమే విధించే బడుతుందని కూడా నేడాయన ప్రకటించారు.

మునుపు పన్ను చెల్లించిన అల్యూమినం కరగవేసి తిరిగి పోతపోసే అల్యూమినం ఇన్‌గాట్లపైకూడా ఎక్సయిజు పన్ను తొలగించడానికి శ్రీ మురార్జీతనిర్ణయాన్నిప్రకటించారు.

ఈరకంగా నేడు ప్రకటింపబడిన మొత్తం మినహాయింపుల వలన ఆదాయపు అంచనాల బేసిక్ ఎక్సయిజు పన్ను మొత్తం నుండి 40 లక్షలు, అదనపు ఎక్సయిజు పన్ను మొత్తంనుండి 14 లక్షలు తగ్గుదల ఉంటుంది.

ఇక సహకార సంఘాల విషయంలో పన్ను విధింపబడిన వ్యాపారలాభాల మొత్తాన్ని 10 వేలనుండి 15 వేలవరకూ పెంచుతూ నేడు శ్రీ మురార్జీ ప్రకటించారుకూడా. బ్యాంకింగ్ వ్యాపారం ద్వారాను, గ్రామ పట్టణ ప్రాంతాలలో ఎక్కడయినా సరే సభ్యులకు యివ్వబడిన క్రెడిట్ సౌకర్యాల ద్వారాను సహకారసంఘములకు లభించే ఆదాయము కూడా పన్ను నుండి మినహాయించబడింది. ప్రాథమిక పాలనప్లయిసంఘం అర్జించే లాభాలకు కూడా పన్ను వర్తించదు.

కంపెనీలపై పన్నురేటు తగ్గించినప్పుడు ప్రభుత్వం ఆవిధంగాకంపెనీలకు కలిగిన లాభాన్ని వాటాదారులకు పంచిపెడుతుందనిఆశించిందనీ ఇప్పటి కయినా కంపెనీలు అలా చేయగలవని ఆశిస్తున్నానని శ్రీ మురార్జీ అన్నారు. కొన్నినెలలుచూసి కంపెనీలు యేమీ చర్యలు తీసుకోకుంటే ప్రభుత్వమే ఇక శాసనం చేయాల్సి ఉంటుందని ఆయన అన్నారు.

నెహ్రూ-చౌ సంప్రదింపులు

కొత్తఢిల్లీ, ఏప్రిల్ 20

రక్షణ మంత్రి కృష్ణమీనన్ నేటిమధ్యాహ్నం చైనా ప్రధానిని రెండుగంటలసేపు కలిసి మాట్లాడారు.

నెహ్రూ చౌఎన్‌లైలు ఉదయం సమావేశమవడమేకాక సాయంత్ర 5 గంటలనుండి 7 గంటలవరకు సంప్రతింపులు జరిపారు.

రేపుగూడా ఈసంప్రతింపులు కొనసాగుతాయి. వీరుమాట్లాడుకొనేప్పుడు దుబాసీలు తప్ప ఇతరులు ఎవరూలేరు.

నేడు నాలు గంటలసేపు జరిగిన సంప్రదింపుల్లో సరిహద్దు వివాదానికి సంబంధించిన ప్రాథమిక అంశాల వీరు చర్చించి ఉండవచ్చునని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

(మరికొన్ని వివరాలు 2 వ పేజీలో)

భూవసతి బిల్లులో తేదలచే మార్పులు

ఈనెల 26 న రాష్ట్ర మంత్రిమండలి పరిశీలన

హైదరాబాద్, ఏప్రిల్ 20

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కమతాల గరిష్ఠపరిమితి బిల్లులో తేదలచిన తుది చిత్తు ప్రతిపాదనలు ఈనెల 26వ తేదీ మంత్రిమండలి పరిశీలనలోనికి వస్తాయి.

రాష్ట్రశాసనసభల సంయుక్త సెలక్టు కమిటి పరిశీలనలో ప్రస్తుతం ఈబిల్లు కలదు. నికరపు ఆదాయంపైగాక ఎకరంప్రాతిపదికగ భూవసతి గరిష్ఠ పరిమితిని నిర్ణయించాలన్నదే ప్రస్తుత ప్రతిపాదనల ధ్యేయం. సెలక్టు కమిటి ఈబిల్లును పరిశీలిస్తున్నతరుణంలో అది నివేదికఅందజేయకముందే దీనినివేదిక సమగ్రంగా సంపూర్తిగా ఉండేందుకై ఈక్రొత్త ప్రతిపాదనల మంత్రివర్గం ఆలోచించుతున్నది. ఈప్రతిపాదనల వివరాల వానికి సంబంధించిన ప్రభుత్వ శాఖలు పరిశీలిస్తున్నాయి. మద్రాసు ప్రభుత్వ భూసంస్కరణల బిల్లు నమోనాలో ఈ క్రొత్తమార్పులు ఉద్దేశింపబడినవని మద్రాస్ బిల్లుకు ప్లానింగ్ కమిషన్ ఆమోదం లభించినదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలిపారు. చెల్లింపబడే భూమి శిస్తును బట్టి స్టాండర్డు ఎకరం ఏమిటో నిర్వచింపబడుతుంది. భూమి సారము, రకము తదితర అంశాలను బట్టి ఈ నిర్ణయం చేయబడుతుంది.

ఈ భూవసతి బిల్లులో సూచింపబడి నికరపు ఆదాయం రు. 54 వందలు దాదాపు 30 ఎకరాలపై వచ్చే ఆదాయానికి సరిపోగలదు. ఈ శాసనం చేయబడిన తర్వాత వేరే మిగులు భూమి ఎంతో నికరంగా నిర్ధారణ చేసే వీలు ప్రస్తుతం ప్రభుత్వం సంకల్పించే భూసంస్కరణ దృష్ట్యా ఇప్పటికే భూములు పంచుకోబడి చాలా వరకు చేతులు మారడం జరిగినదని ఈ ప్రతినిధి తెలియ చేశారు.

కొరియా కల్లోలాల్లో 80 మంది మృతి

వెయ్యిమంది ప్రజలకుగాయాలు: విద్యాసంస్థలన్నింటిని మూసివేస్తూ ఉత్తర్వు

సియోల్, ఏప్రిల్ 20

దక్షిణ కొరియా కల్లోలాల సందర్భంగా నేటిఉదయం కూడ కాల్పులు జరిగాయి. వివరాలు అందలేదు.

దక్షిణ కొరియాలో నిన్న పలుచోట్ల సాగిన ప్రభుత్వ వ్యతిరేక కల్లోలాలలో కనీసం 80 మంది విద్యార్థులయినా చనిపోయారనీ 1000మందికి పైగా గాయపడ్డారనీ తెలుపబడుతున్నది.

దక్షిణ కొరియాలోనిప్రధాన పట్టణాలలో చాలా చోట్ల మార్షల్‌లా అమలుపరచబడింది. (ఈ మార్షల్‌లా 5పట్నాల్లోఉంది).

విదేశాలకు పంపబడే వార్తలపై సెన్సార్షిప్ విధించబడింది.

దక్షిణ కొరియాలోని అన్ని యూనివర్సిటీలు, కాలేజీలు, హైస్కూళ్ళు, మిడిల్‌స్కూళ్ళు అన్నీ మూసివేస్తూ విద్యామంత్రి నిన్న రాత్రి ఉత్తర్వుచేశారు. కొన్నిచోట్ల గృహదహనాలుకూడా సంభవించాయి.

గవర్నర్ పనికంటె పాకీవాని పని సమాజానికిఅతిముఖ్యం

వారణాసి, ఏప్రిల్ 20

గవర్నర్ పనికంటె పాకీవాని పని సమాజానికి ఎక్కువ ముఖ్యమని గవర్నర్ శ్రీ ప్రకాశ యిక్కడొక సన్మానసభలోమాట్లాడుతూఅన్నారు.

తాను నెలవులో బయటకువెళ్ళినా గవర్నర్ అధికారబాధ్యతలుమామూలుగా నిర్వహించ బడుతుంటాయనీ, కాని పాకీ వారు పనికి రాకపోతే రోడ్లు ఎలా ఉంటాయో ఎవరయినా ఊహించవచ్చునని అన్నారు.

సమాజంలో ప్రవృత్తి అయినా ముఖ్యమైనదేనని గవర్నర్ అన్నారు.

ఈదేశ కల్లోలాల కారకులు ప్రదర్శకులు అనేక ప్రభుత్వ శకటాలను ధ్వంసంచేశారని తెలుస్తున్నది. కొందరు శకటాల్లో ఊరిగెలుపలకు చేరుకొని సాయుధులయికూడా తిరిగి నగరంలో ప్రవేశించడానికి తలపడ్డారట. గతరాత్రి కొందరు పోలీసు స్టేషన్లపై దాడిజరిపి రైఫిళ్ళు కొన్ని ఎత్తుకుపోయారనికూడ తెలిసింది.

మార్షల్‌లా ఉన్న పట్టణాలయిదింట అన్ని పాఠశాలలూ మూసివేశారు. మిగిలిన దేశములో ఒక్క ప్రాథమిక పాఠశాలలు మాత్రమే పనిచేస్తున్నాయి.

విన్నగుంపులు అమెరికా ఆర్థికసహాయతా సంస్థ కార్యాలయంమీద దాడిచేసి దాని కీలకపత్రాలు గాజుతలుపులు బద్దలుకొట్టారు, కొన్ని అమెరికనుకార్లను నాశనం చేశారు; నేటి కార్యాలయం మూసిఉంది.

దేశంలో చమురు పరిశ్రమాభివృద్ధి

రష్యాయిచ్చే రు. 33 కోట్ల సహాయాన్ని వినియోగించుకొనే కార్యక్రమం తయారీ

డెహ్రాడూన్, ఏప్రిల్ 20

కేంద్ర చమురు,గనులమంత్రి శ్రీ మనుభాయిషా అధ్యక్షతలో రెండురోజుల సమావేశాల్ని ముగించిన చమురు, సహజవాయువుల కమీషను దేశంలో నూనె పరిశ్రమ అభివృద్ధికీ, అన్వేషణ కృషికీ రు. 33 కోట్ల రష్యనహాయాన్ని వినియోగించుకొనే కార్యక్రమాన్ని రూపొందించినది.

దేశములోని వివిధ ప్రాంతాలలో జరిగిన చమురుగనుల అన్వేషణకృషి సమీక్షించ బడింది.

కాంబే ప్రాంతంనుండి చమురు ఉత్పత్తి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే ప్రారంభ మవుతుందని శ్రీ మాలవ్యా అన్నారు. చమురు ఉత్పత్తికి అవసరమయిన యంత్రసామగ్రి నంతటినీ త్వరలోనే ఉత్పత్తి చేయగలమన్నారు.

సిక్కింలో ఆలిండియా రేడియో స్టేషన్

భారత ప్రభుత్వఖర్చుతో త్వరలోఏర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

సిక్కింలో రేడియో స్టేషన్‌ను ఏర్పాటుచేసేందుకు ప్రారంభదర్యాప్తు పూర్తయిందని సమాచార ప్రసారాల శాఖ మంత్రి డా॥ బి. వి. కేస్కార్ నేడులోకసభలో భక్తదర్శన్ ప్రశ్నకు జవాబిస్తూ అన్నారు.

రేడియోస్టేషన్ ఏర్పాటుకు ముందుగా రు. 184 వేలు, తరువాత ఏటారు, 215 వేలు ఖర్చౌతుందన్నారు. భారత ప్రభుత్వమే యీ ఖర్చులో అధికభాగాన్ని భరిస్తుందనీ, సిక్కిం ప్రభుత్వం కొద్దిభాగాన్ని భరిస్తుందనీ అన్నారు.

దేశంలోని పారిశ్రామిక కేంద్రాలను తిలకించుటకు స్టడీ టూర్లు

నల్లగొండ, ఏప్రిల్ 20

రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధిలో ఆసక్తి కనబరచే వారితో కూడుకొన్న కొన్ని అనధికారుల జట్టులను భారత దేశంలోని ముఖ్యపారిశ్రామిక కేంద్రాలను పరిశీలనార్థం సందర్శించే నిమిత్తం పంపించుటకు రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించినదని లఘుపరిశ్రమల మంత్రి శ్రీకొండాలక్ష్మణ్ తెలిపారు.

గత శనివారం జిల్లా పరిషత్తు యొక్క పారిశ్రామిక స్థాయి సంఘంలో మాట్లాడుతూ మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్, మే లేదా జూన్ నెలలో బయలుదేరనున్న ఈ జట్టు దక్షిణ మండలంలోని ప్రముఖ పారిశ్రామిక కేంద్రాలయిన మద్రాసు, కోయంబత్తూరు, బెంగుళూరు. మయిసూరు నగరాల సందర్శించ గలదు.

ఈ స్టడీ టూరులో పాల్గొనుటకు ఆసక్తిగల వారిపేర్లను పంపించ వలసినదిగా సమితులు అధ్యక్షులను జిల్లా కలెక్టర్ -శ్రీ శ్రావణ్‌కుమార్ అభ్యర్థించారు,

కృష్ణాలో బస్‌సర్వీసుల ఫలితాల పరిశీలన

జరిగేవరకూ ఈపథకాన్ని పశ్చిమ గోదావరి జిల్లాకు విస్తరింపజేయరాదని అభ్యర్థన

ఏలూరు, ఏప్రిల్ 20

కృష్ణాజిల్లాలో బస్ సర్వీసుల్ని జాతీయంచేయడంవలన కలిగిన ఫలితాలను ప్రభుత్వం నియమించబోయే ఎవాల్యుయేషన్ కమిటి పూర్తిగా పరిశీలించేలోగా ఆంధ్రలో బస్ సర్వీసుల జాతీయకరణను విస్తరింపజేసే కార్యక్రమాన్ని వాయిదా వేయాలని ఆంధ్రప్రదేశ్ మోటార్ పనివారి కాంగ్రెసు 11 వవార్షిక సమావేశానికి అధ్యక్షత వహిస్తూ సంఘాధ్యక్షుడు శ్రీ ఎం. రామన్న కోరారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలనుండి 78 మంది ప్రతినిధులు, అనేకమంది ఆపరేటర్లు యీ సమావేశానికి హాజరయినారు.

అంతకుముందు శ్రీ ఎస్. సీతారామనాయుడు జాతీయపతాకాన్ని ఎగురవేశారు.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ జె. అప్పలస్వామి ప్రతినిధులకు స్వాగతం చెబుతూ రాష్ట్రంలో బస్‌సర్వీసుల్ని జాతీయం చేయడంలో యింతవరకూ గడించిన అనుభవాన్ని బట్టి అది ప్రభుత్వానికి లాభదాయకంకాదనీ ప్రయాణీకులకు ప్రయోజనకరం కాదనీ స్పష్టపడిందన్నారు. ప్రభుత్వం యిలాటి అనవసర ప్రయోగాలకు పూనుకొని ఆహారోత్పత్తి వంటి అవసర పనులకు ఉపయోగించవలసినశక్తిని యిందుకుపయోగించడం శోచనీయమన్నారు.

శ్రీ రామన్న తన అధ్యక్షోపన్యాసంలో దేశంలో బస్ రవాణాను ప్రోత్సహించే బదులు ప్రభుత్వం మోటార్ ఆపరేటర్లలోని ఉత్సాహాన్ని చంపివేయడంపట్లవిచారాన్ని వెలిబుచ్చారు.

ఈ దేశంలో మోటార్ రవాణాపై విధించబడుతున్న పన్ను ప్రపంచంలోని యితర దేశాలలో ఉన్నపన్నుకంటె చాల ఎక్కువన్నారు.

జాతీయంచేయబడిన బస్ సర్వీసులు ప్రయివేటుబస్ సర్వీసులకన్న ఖర్చుతో కూడినవన్నారు. ప్రయివేటు బస్‌లలో పోటీతత్వం ఉంటుంది గనుక బస్ రేట్లు తక్కువగా ఉంటాయన్నారు.

ప్రభుత్వం, మోటార్ ఆపరేటర్లు ప్రజాప్రతినిధులతోకూడిన ఒకకమిటీని ప్రభుత్వం నియమించి కృష్ణాజిల్లాలోని ప్రయోగాన్ని గురించి విచారణ జరిపించాలనీ, అంతవరకూ పశ్చిమగోదావరిజిల్లాకు విస్తరింపకుండా వాయిదా వేయాలనీ ఆయనన్నారు.

ఇండ్ల బేరంలో మోసగించిన నేరానికి శిక్ష

హైదరాబాదు, ఏప్రిల్ 20

అంతకుముందేవిక్రయించినఇండ్లను అమ్మజూపి మోసగించిన నేరానికి కన్వర్ ప్రసాద్ తైస్వాల్ అను కంట్రాక్టర్‌కు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బసిరెడ్డి ఒక సంవత్సరం కఠినశిక్షను విధించారు.

మొదటి కార్మిక విద్యాప్రాథమిక కేంద్రం ఏర్పాటు

భూదానోద్యమంలోవలెనే ఈ రంగంలో కూడరాష్ట్రం మార్గదర్శకం కాగలదని లేబర్ కమీషనర్ మేజర్ గురుస్వామి

వరంగల్, ఏప్రిల్ 20

ఇచటి ఆజంజాహిమిల్స్ కాలనీలో గత శనివారం రాష్ట్ర లేబర్ కమీషనర్ మేజర్ ఎం. కే. గురుస్వామి కార్మిక విద్యా ప్రాథమిక కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు. అధిక సంఖ్యలో స్థానిక ఆఫీసర్లు, కార్మికులు ఈ సమావేశానికి హాజరయినారు.

ప్రాంతీయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, శ్రీ మూసవి అతిథుల నాహ్వానిస్తూ, ఈ ప్రాథమిక కేంద్రం ఆంధ్రలోనేకాక యావద్భారతంలో మొట్టమొదటిదని అన్నారు. భూదానోద్యమంలో ఆంధ్ర ప్రదేశ్ మార్గదర్శకమయినట్టుగానే, వరంగల్‌లోని ఈ కేంద్రం, జిల్లాలలోని ఫ్యాక్టరీ కార్మికుల కొరకు ప్రాథమిక కేంద్రాలను ఏర్పరచాలనే విషయంలో మార్గదర్శకం కాగలదన్నారు. కార్మిక శిక్షణపథకం యొక్క వివిధ అంశాలపైన సమగ్రంగా శ్రీ మూసవి వివరించారు.

జిల్లాలలో ఇటువంటి కేంద్రాల ప్రాముఖ్యమును తెల్పుతూ ఇదిఇతర రాష్ట్రాలన్నిటికి నిస్సందేహంగా మార్గదర్శక మవుతుందని మేజర్ గురుస్వామి అన్నారు. శ్రీ మూసవి కృషిని శ్లాఘిస్తూ తానీవిధంగానేఇతర జిల్లాలలో కూడ కేంద్రాలనుస్థాపిస్తూ వెళ్ళాలని మేజర్ స్వామి తన ఆశాభావాన్ని ప్రకటించారు.

విద్యావంతులు సచేతనులు అయిన కారిక జట్టవలన కార్మిక యూనియన్ కేకాక మేనేజ్ మెంటుకు, దేశానికి కూడ లాభం కలదన్నారు.

అజంజాహీ మిల్లు అధికారులు కార్మిక సంఘంవారు చక్కటి సామరస్యముతో మెలగుతున్నారని, వారి సంయుక్త సహకారం లభించుటవల్లనే తాను కేంద్రాన్ని యేర్పాటు చేయగలిగానని శ్రీ మూసవి తనతో చెప్పగా తాను చాల సంతోషించానని శ్రీ గురుస్వామి చెప్పారు.

మిల్లు మేనేజర్ శ్రీ దేశాయి, కార్మిక సంఘాధ్యక్షుడు శ్రీ ఎ.ఎస్. రావు గూడ మాట్లాడుతూ పరిశ్రమలను బాగుగా నడిపించుటకు వీలుగా పారిశ్రామిక కార్మికులకు శాస్త్రీయ పద్ధతులలో శిక్షణ యిప్పించు ప్రభుత్వ యత్నాన్ని హృదయపూర్వకంగా ఆహ్వానించారు.

రష్యా చిత్రకారుల భారతీయ చిత్రాలు

ఏప్రిల్ 22నుండిహైద్రాబాద్‌లో ప్రదర్శనం ఏర్పాటు

హైద్రాబాద్, ఏప్రిల్ 20

న్యూఢిల్లీలోని లలిత కళా అకాడమీ ఏర్పాటు చేసిన సోవియట్ చిత్రకారుల భారతచిత్రాల ప్రదర్శనాన్ని అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం హైద్రాబాద్ ఆర్టు సొసైటీ ఏప్రిల్ 22 వ తేదీ శుక్రవారం సాయంత్రం 6 గంటలనుండి పారిశ్రామిక ప్రదర్శనం గ్రౌండ్స్‌లోని ఎగ్జిబిషన్ పవియనులో ప్రదర్శిస్తారు ఆ రోజున ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. జి. రాజు ప్రదర్శనానికి ప్రారంభోత్సవంచేస్తారు మే 1 వరకూ ప్రతి సాయంత్రము 5 నుండి 9 గంటలవరకూ ప్రదర్శనము తెరువబడి ఉంటుంది.

1962 నుండి గడియారాల ఫ్యాక్టరీ ఉత్పత్తి ప్రారంభం

లోక సభలో మంత్రి మనుభాయిషా వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

లక్షపబ్లిక్ రంగంలో నెలకొల్పబడే గడియారాల ఫ్యాక్టరీ 4 ఉల (ఆడవారి గడియారాలతో సహా) వాచీలను ఏటా ఉత్పత్తిచేస్తుందనీ, 1962 లో ఉత్పత్తి ప్రారంభ మవుతుందనీ పరిశ్రమల మంత్రి మనుభాయిషా నేడు లోకసభలో ఒకప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు.

జపాన్ సహాయంతో నెలకొల్పబడే యీఫ్యాక్టరీకి మొత్తం 150లక్షల రూపాయల పెట్టుబడి అవుతుంది. అందులో రు. 70లక్షల విదేశీమారకం అవసరం. అది జపాన్, తదితర దేశాల నుండి యంత్ర పరికరాల దిగుమతికి అవసరమౌతుంది.

గడియారాల తయారీ చాలసున్నితమైన పనిగనుక, హిందుస్తాన్ యంత్ర పరికరాల లిమిటెడ్ వారు యిందులో తగు అనుభవాన్ని కలవారు గనుక యీ ఉత్పత్తికి పూనుకుంటారు.

జహాంగీర్ మిల్సువారు సమర్పించునవి

పిల్లలు ధరించడానికి, ఆడువారి జాకెట్లకు, మరియు దుస్తులకు ఆకర్షణీయముగా నుండు ప్రింటెడ్ ఫ్యాబ్రిక్సు

సుందరమగు డిజైనులలో రెసిస్ట్ ప్రింటులు కూడా లభించుచున్నవి.

రేటియుమీద 'సాఫ్ఫ్ రైజ్డ్' ఈ గుర్తు ఉన్నదా అని గమనించండి

జహాంగీర్ మిల్సు, అహమ్మదాబాదు

దిగుమతి వాణిజ్య కంట్రోలు సంస్థ నిర్వహించిన కృషి

(1959) అక్టోబరు నుండి - 1960 మార్చివరకానికి వచ్చిన దరఖాస్తుల వివరాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

దిగుమతి వాణిజ్య కంట్రోలు సంస్థకు దిగుమతి లైసెన్సులకుంబారు కోసం 1959 అక్టోబరునుంచి 1960 మార్చివరకుగల అర్థసంవత్సర కాలంలో 2,12,298 దరఖాస్తులు వచ్చాయి. ఆ దరఖాస్తులమీద వెంటనే చర్య తీసుకుంటున్నారు. పురుచేరీ మినహాగా పరిష్కృతంగా వున్న దరఖాస్తుల సంఖ్య 1895.

దిగుమతి లైసెన్సుల కోసం వచ్చే దరఖాస్తుల పరిశీలనేగాక దిగుమతి విధానం, నియమనిబంధనల అమలుకు సంబంధించిన వ్యాఖ్యానాలు అపీళ్లు మొదలైనవారికి సంబంధించిన సమాచారాన్ని వాణిజ్య మండళ్ళకూ వర్తకసంఘాలకూ ఆసంస్థ అందజేస్తున్నది. సమీక్షాకాలంలో పై సమాచారాన్ని కోరుతూవచ్చిన లేఖలసంఖ్య 8 లక్షలు ఆమొత్తం రికార్డు స్థాయి నందుకొన్నది.

దిగుమతి ఎగుమతి కంట్రోలు నిబంధనలను ఉల్లంఘించినందుకు 44 సంస్థలకు అర్హత రద్దుచేశారు.

పారిశ్రామికులు, వ్యాపారులూ దీర్ఘకాలిక పద్ధతిపై దిగుమతులను నిర్ణీత పద్ధతిలో కొనసాగించుకోడానికి దరఖాస్తుల సత్వర పరిష్కారానికి అనేకచర్యలు సమీక్షాకాలంలో అమలు జరపబడ్డాయి. కోటా మొత్తాలలో మార్పులేని సందర్భాలలో పాతలైసెన్సులు దాఖలుచేస్తే కొత్తలైసెన్సులు మంజూరుచేస్తున్నారు. ఈవిధంగా అనేకరకాల పరుకులకు విస్తరింపచేయబడింది. కొన్ని ప్రత్యేకవరుకుల విషయంలో 1960 ఏప్రిల్ సెప్టెంబరు 1960 అక్టోబరు-మార్చి 1961 కాలానికి కోటా లైసెన్సులు మంజూరు చేస్తున్నారు.

వీటితోడు చిన్నతరహా పరిశ్రమలకు అవసరమైన ముడిసరుకులూ, అభివృద్ధివిభాగం రిజిష్టరులో పనోదు అయివున్న కొన్ని పరిశ్రమలకు అవసరమైన సరుకుల దిగుమతికి పాలుసరి ప్రాతిపదికపై లైసెన్సులు యివ్వబడతాయి. దిగుమతి వ్యాపారులు ధరల పరిస్థితి యొక్క ప్రయోజనాలను వినియోగించుకుని అదేమొత్తం విదేశీ మారకపు ద్రవ్యానికి దిగుమతుల మొత్తాన్ని ఎక్కువచేసుకోడానికి యీవధకం తోడ్పడుతుంది.

పోయిన యౌవనము

మరియు ఆరోగ్యమును సంపాదించి మళ్ళీ తమ జీవితానందము నుపయోగ్యతను సంపాదించుకొనుటకు నేడే సుప్రసిద్ధ డాక్టరు చోహాన్ గారితో వెంటనే సంప్రదించండి. డాక్టర్ గారు తమ 40 సంవత్సరాల దివ్యానుభవముతో నిరాశచెందిన వేలకొలది యువకులకు జీవించడానికి ఇచ్చును,ఉత్సాహాన్ని కలుగజేశారు. ఈ సువర్ణావకాశమువల్ల లాభముపొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులను గూడా నమ్మకంగా బాగుచేశారు.

సంప్రదింపులకు సమయాలు:
ఉ॥ 8 గం॥ నుంచి రాత్రి 8 వరకు
కుల్దీప్ మెడికల్ హాల్,
నాంపల్లిచమన్,పబ్లిక్ గార్డెన్ రోడ్
హైద్రాబాదు

కెమెరా రు. 5/- లు మాత్రమే



10 సం॥ గ్యారంటితో చైన్ విధానముగల ఆకర్షణీయమైన ఫోల్డింగ్ ఇంగ్లీషు కెమెరా రు. 5/- లకు పొందగలరు.

పోస్టేజి రు. 1-15 న. పై. అదనము.

గమనిక:- మా కాటలాగ్ పెంటు ప్రచారము కొరకు ఈ స్కీము యొక్క ఉద్దేశము నీకు నచ్చునియెడల, పాము గ్యారంటీగా వాపసు చేయబడును.

Indian Chamber of Science
Photo Goods Dealers
(G. P. H.)
Jullander- 3.

కార్తీక సం॥ చైత్ర బ॥ పంచమి రా 2-5 శతభిషం రా 1-19 ఉ వ 8-38 మొ॥ 10-9 వరకు శాలివాహన శకము 1-2-1882 1960 ఏప్రిల్ 21 గురువారము

"విరక్తి లోభము నజ్ఞానంబును సద్భక్తి ఫలప్రదములు ఘట్టును లోభంబున నజ్ఞానము గాదున జననాయక! లోభముడుగ సౌఖ్యము లొందున్".

-భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 3280

1960 ఏప్రిల్ 21

గురువారము

చైనా ప్రధానితో సంప్రదింపులు

చైనాప్రధాని మొన్నసాయంకాలము భారతదేశానికి వచ్చినారు; నిన్నటి నుండి ఆయనతో సంప్రదింపులు ప్రారంభమైనవి. ఢిల్లీ విమానాశ్రయములో ఆయనకు యిచ్చిన స్వాగతమునకు సమాధానము చెప్పుచు చైనాప్రధాన మంత్రి యీ సంప్రదింపులు ఫలప్రదము కాగలవని ఆశించుచున్నామనియు, యిందుకొరకు చిత్తశుద్ధితో కృషిచేయగల మనియు తెలిపియున్నారు. ఈ వైఖరి యీ సంప్రదింపులలో యెంతవరకు పాటింపబడగలదో చూడవలసియున్నది.

చైనా ప్రధానికి స్వాగతము చెప్పిన సమయములో భారత ప్రధాన మంత్రి శ్రీ జవహర్ లాల్ నెహ్రూ ఉభయదేశాల మధ్య స్నేహసంబంధాలకు యీ మధ్య భంగము కలిగించిన సంఘటనలను గూర్చి పేర్కొనియున్నారు. ఈ సంఘటనలు భారత ప్రజలకు మిక్కిలి బాధ కలిగించినవనికూడ యీ సందర్భమున శ్రీ నెహ్రూ తెలిపియున్నారు. గత సంవత్సరమునుండి చైనా అమలు చేయుచున్న విధానము, ఉభయదేశాల మధ్య మైత్రికి భంగము కలిగించినది. ఈ పరిస్థితిలో చైనా ప్రధాని భారతదేశానికివచ్చినారు. చైనా ప్రధానికి భారత సాంప్రదాయాలకు అనుగుణమైన ఆతిథ్యము యీయబడుచున్నది; వ్యతిరేక ప్రదర్శనలు గావించుటవలన యెటువంటి ప్రయోజనము సిద్ధించజాలదు; మన విభేదాలు యేమైనప్పటికిని వాని ప్రభావము మన ఆతిథ్య సాంప్రదాయాలమీద పడరాదని, యీసందర్భమున ప్రదర్శనలు జరిపిన వారు గమనించి నిగ్రహముతో ఓపికతో వ్యవహరించ గలరని విశ్వసించుచున్నాము. ఆతిథ్య మర్యాదవేరు; మన హక్కుల సాధనవేరు.

ఈ సంప్రదింపులకు కొంచెము ముందుగానే భారతప్రభుత్వము ఉభయదేశాల మధ్య సరిహద్దులను చూపించు ప్రామాణికమైన పటము నొకదానిని ప్రకటించియున్నది. అనేక శతాబ్దాల నుండి రెండు దేశాలమధ్య సుస్థిరముగా యేర్పడియున్న సరిహద్దులను యీపటము సూచించుచున్నది. ఉభయ ప్రధానుల మధ్య సంప్రదింపుల సందర్భమున భారతదేశవాదానికి యీపటమే ఆధారముగా నుండగలదు. చైనా ప్రధానమంత్రి మరియు ఆయన అనుయాయులు, భారతదేశము యీ సందర్భమున అవలంబించు విధానమును గూర్చి యేవిధమైన భ్రమ పడుటకు అవకాశము లేదు. ఏ పరిస్థితులలోను భారతదేశము తన సరిహద్దు హక్కును వదలుకోజాలదు. ఈ సంప్రదింపులలో యీవిషయమై చైనాప్రధానికి గట్టిగా చెప్పుట జరుగగలదు.

భారత ప్రభుత్వముయొక్క అభిప్రాయాలు అందరికి తెలిసియేయున్నవి. చరిత్ర, సాంప్రదాయము,ఒడంబడికలుఇండియా చైనాదేశాలమధ్య సరిహద్దును స్థిరము గావించినవి. మక్ మోహన్ రేఖ యీరెండు దేశాల మధ్య సరిహద్దుకు ముఖ్య ప్రాతిపదికయైయున్నది. అందుచేత సహజముగా భారతప్రభుత్వము యీ సంప్రదింపులలో యింతవరకు అనేక పర్యాయములు ఉద్ఘాటించినట్లుగా మక్ మోహన్ రేఖను పాటించగలదు.

చైనా ప్రభుత్వము పంపినసమాధానాలలోను, చేసిన ప్రకటనలలోను, మక్ మోహన్ రేఖను గుర్తించుటకు సిద్ధముగా లేరు. ఇందువలన ప్రస్తుతము సంప్రదింపుల వలన ప్రత్యేకమైన ఫలితాలు కలుగుట అనుమానాస్పదముగానున్నది. సంప్రదింపులు జరుగుట బాగుండగలదని చైనా ప్రధాని యే సూచించినారు; ఇందుకొరకు ఆయన భారతదేశానికిగూడ వచ్చియున్నారు. సంప్రదింపులు జరుపుటకు భారత ప్రభుత్వముగాని, భారత ప్రజలుగాని వ్యతిరేకులుగారు. సంప్రదింపులవలన సమస్యలు పరిష్కారమైనచో, భారతదేశము అందుకు సర్వదా సంసిద్ధమే. సంప్రదింపుల ఫలితాలు యేమైనప్పటికిని, చైనాప్రధాని హృద్గతాభిప్రాయము తెలుసుకొనుటకు యిందువలన కొంత అవకాశము కలుగుచున్నది. ఇంతకు పూర్వము ఉభయ దేశాలమధ్య జరిగిన అంతర్జాతీయ ఒడంబడికలను పాటించుటకు చైనా సిద్ధముగా నున్నదా లేదాయను సంగతి యీ సంప్రదింపులలో స్పష్టముకాగలదు. సహజముగా యీ సంప్రదింపులలో టిబెటు పైనగూడ చర్చ జరుగ గలదు. చైనా దురాక్రమణకు కారణమేమియను ప్రశ్నకు సరియైన సమాధానము తెలుసుకొనుటకు గూడ యీ సందర్భము ఉపయోగ పడవచ్చును. మొత్తముమీద భారతప్రధాని బహుపర్యాయములు తెలిపినట్లుగా, కొంత కాలమువరకు సరిహద్దు సంఘర్షణలను భారతదేశము యెదుర్కొనక తప్పదని తోచుచున్నది. కేవలము తీయని మాటలవలన చైనా ప్రధాన మంత్రి సాధించగలిగినది యేమియును లేదు; అమలులో ఆయన తన శుద్ధినే ప్రదర్శించినప్పుడే తిరిగి ఉభయదేశాలమధ్య స్నేహసంబంధాలకు అవకాశము కలుగగలదు. భారత సరిహద్దుల మీద గావించిన దురాక్రమణను ఉపసంహరించి, శతాబ్దాల నుండి అమలులోనున్న అంతర్జాతీయ ఒడంబడికలను చైనా పాటించినచో, యీసమస్యపరిష్కారము కాగలదు. భారత ప్రభుత్వము యీవిషయమై పట్టుదలతో గట్టిగా వ్యవహరించగలదని నిస్సందేహముగా చెప్పవచ్చును.

వచ్చేయేడాదిలో 3 వ తరగతి నిద్రబోగీల ఏర్పాటు

దాదాపు అన్నిరైళ్ళలో ఉండగలదని శ్రీ జగజీవనరాం వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

ఆదరనపు ఛార్జి ఏమీలేకుండానే ప్రయాణీకులు తమ బోగీల్లో నిద్రపోయేసౌకర్యాలుగల మూడోతరగతిని నిద్రబోగీలు కనీసము ఒక టి నొప్పునైనా వచ్చేయేడాది మధ్యభాగమునాటికి ఐదువందల మైళ్ళు పైబడి నడిచే ప్రతి రైలులోను ఏర్పాటు చేయబడగలవని రైల్వేల మంత్రి శ్రీ జగజీవనరాం తెలిపారు. ఈ బోగీలో మూడు అంతస్తుల్లో బెర్తులుంటాయి. పైగా కూర్చోడానికి పడుకోడానికికూడా వీలుగా ఉండేట్లు రెండంతస్తులుగా బెర్తులు ఉండేలోగీలు కూడా రాత్రికి ప్రయాణీకునికి 1 రూపాయి చెల్లింపుమీద నిద్రించే సౌకర్యము కల్పిస్తూ యీరైళ్ళలో ఏర్పాటుకాయనికూడా ఆయన అన్నారు.

జాతీయ రైల్వే వినియోగదారుల సలహాసంఘము 11వ సమావేశములో శ్రీ జగజీవనరాం ప్రసంగిస్తూ యీ వివరాలు తెలిపారు.

10వేల జనాభాకలిగి రైల్వేస్టేషన్లకు 5 మైళ్ళ దూరానగల ప్రదేశాలన్నింటి జాబితా తయారు చేయడానికి ఉత్తర్వు లివ్వబడ్డాయనీ ఇలాంటి చోట్ల రైల్వేబూత్ ఏజన్సీలు ఏర్పాటుకాయనీకూడా శ్రీ జగజీవనరాం తెలిపారు.

మూడోతరగతి బోగీల్లో రద్దీతగ్గించేందుకు చర్యలు తీసుకోబడుతున్నట్లు కూడా ఆయన చెప్పారు.

దేశములో 105 స్టేషన్లలోను 19 రైళ్ళలోను రైల్వేశాఖవారు భోజన ఫలహార సదుపాయాలను నిర్వహిస్తున్నట్లాయన వెల్లడించారు. ఈపద్ధతి మున్ముందు ఎక్కువగా విస్తరింపబడుతుందన్నారు.

ప్రయాణీకుల భద్రతను గురించి రాష్ట్రాల ముఖ్యమంత్రులతో తన స్వయముగా చర్చించాననీ పుష్ బటన్ పద్ధతి దక్షిణ రైల్వే ఆగ్నేయ రైల్వే లోతప్ప అన్ని రైల్వేల్లో ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు సాగుతాయనీ శ్రీ జగజీవనరాం చెప్పారు. ఈ పద్ధతి ప్రకారము బటన్ నొక్కితే ప్రమాద పరిస్థితి ఏర్పడినట్లు సూచిస్తూ గార్డు పెట్టెలోను, నొక్కిన పెట్టె ఇరుప్రక్కల ఎర్రదీపాలు వెలుగుతాయి.

పజయవాడ మున్సిపల్ ఎన్నికలు

పరిపాలనావ్యవస్థ బాగుపడినతరువాతనే అని శ్రీ ఎ. సి.

విజయవాడ, ఏప్రిల్ 20

విజయవాడ పురపాలక సంఘములోని లోప భూయిష్ఠంగా వున్న పరిపాలన సంస్కరింపబడినపిదపనే ఎన్నికలు జరుపాలని తన అభిప్రాయంగా స్థానిక స్వపరిపాలనా శాఖామాత్యులు శ్రీ ఆనెంచెంచు సుబ్బారెడ్డి వెల్లడించారు. ప్రస్తుతం ప్రత్యేకాధికారి పురపాలనలోని లోపాలుకనుగొని సంస్కరించ ప్రయత్నం చేస్తున్నారు.

అయితే మంత్రివర్గంలో కొంత మంది వెంటనే ఎన్నికలుజరిపించాలనీ మరికొందరు పరిపాలన చక్కబరిచి ఎన్నికలు జరిపించాలనే అభిప్రాయములో వున్నట్లుగా కూడా శ్రీ రెడ్డి వెల్లడించారు.

పురపాలన వ్యవహారాలు చర్చించేందుకు త్వరలో శ్రీ రెడ్డి మళ్లీ ఇక్కడకు వస్తున్నారు.

మురుగు కాల్వల పథకం

విజయవాడలో విరివిగా కనుపించే పందులసంఖ్యను త్వరగాతగ్గించేబదులు నెమ్మదిగా నిర్మూలించడం మంచిదనే అభిప్రాయాన్ని మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి వెల్లడించారు. మురుగు మరుగు కాల్వల పథకం అమలు జరగందే పందులుతొలగింపు జరిగితేపట్టణ ఆరోగ్యం అధ్వాన్నం కాగలదనిమంత్రి అభిప్రాయ పడ్డారు.

ఎరువుల ఫ్యాక్టరీకి ఆగస్టులో నెహ్రూ శంకుస్థాపన

కొత్తగూడెంలో నిర్మించ సంకల్పించిన ఎరువుల ఫ్యాక్టరీకి ఆగస్టులోగాని సెప్టెంబరులోగాని శంకు స్థాపన నెహ్రూ జరుపగలరనీ అప్పటికి పెండర్లు స్థిరపడగలవనీ మంత్రి అన్నారు.

ఉక్కుప్లాంటు

రామగుండం - కొత్తగూడెంబొగ్గుగని ప్రాంతంలో ఉక్కు ప్లాంటు స్థిరనిర్ణయం జర్మనీ సాంకేతిక ఇంజనీర్లు త్వరలో వచ్చి తేల్చగలరని కూడా శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి అన్నారు.

(స్వ. వి.)

హరిజన క్రైస్తవ చేనేత బోర్డు ఏర్పాటునకు అభ్యర్థన

హైద్రాబాద్, ఏప్రిల్ 20

పేరాల మండల కాంగ్రెస్ సంఘ ప్రధాన కార్యదర్శి గుంటూరు జిల్లా వ్యవసాయ కూలీ కాంగ్రెస్ సంఘ అధ్యక్షులు అగు శ్రీ గొట్టిపాటి ఆనందరావు యీ క్రింది ప్రకటనచేస్తున్నారు:

"మనరాష్ట్రములో హరిజన, హరిజన క్రైస్తవులు ఆర్థికంగా సాంఘికంగా రాజకీయంగా ఇంకా వెనుకబడి యున్నారు. మహాత్ముని పుణ్యాంటూ జిల్లాకు ఒకరిజర్నుస్టీటునుఇవ్వవలెనని నుడివిరి. వారి మాట ప్రకారంమనానాయకులు భారత రాజ్యాంగ చట్టములో చేర్పించినారు. కాని అంత మాత్రమున హరిజన, హరిజన క్రైస్తవునికి వున్నటువంటి సమస్యలు తీరవు. మనరాష్ట్రములో ప్రతి గ్రామములో ఒక హరిజన, హరిజన క్రైస్తవ పల్లె ఉంది. మహాత్ముని పుణ్యాన ప్రీతి మయినరు ఎల్లినటువంటివారికి కుల, మత విచక్షణ లేకుండ వయోజన ఓటింగు హక్కును ఇవ్వవలయునని నుడివినారు. అదేవిధముగామననాయకులు చట్టాలను చేసియున్నారు. నేటి దేశములో ఎక్కువఓటువున్నటువంటి వారికి రాజ్యాంగములో తగినప్రాతినిధ్యములేదు. హరిజన, హరిజన క్రైస్తవులు పురాతనము నుండి నేతయే ప్రధాన వృత్తిగా పెట్టుకున్నారు వీరికి యీరోజున సరియైన నేతవృత్తి మన ప్రభుత్వము కలుగచేయుటలేదు. ప్రభుత్వమువారు హరిజన, హరిజన క్రైస్తవచేనేతవారికి ఒకచేనేతబోర్డును ప్రత్యేకముగా ఏర్పాటు చేసినయెడల వారివృత్తికి సంబంధించిన విషయములను ప్రభుత్వమువారికి తెలుపుకొనుటకు తగుఅవకాశము కలుగును కాని ఇప్పుడు ప్రభుత్వము ఏర్పాటు చేసిన చేనేత బోర్డులో యీజాతివారికి తగిన ప్రాతినిధ్యము లేదు.

దేవరకద్ర హరిజన కాంగ్రెస్ కమిటీ

దేవరకద్ర, ఏప్రిల్ 20

దేవరకద్ర హరిజన కాంగ్రెస్ కమిటీ సమావేశము తాలూకా యువజన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వి. యం. రెడ్డి అధ్యక్షతలో జరిగెను. శ్రీ వి. యం. రెడ్డి ప్రసంగిస్తూ, శ్రీ కె.కె. రెడ్డివంటివారు మన బ్లాక్ పంచాయతీసమితి అధ్యక్షులుగా ఉండటము మన అందరియొక్క అదృష్టముగా భావించుచున్నామనీ సహృదయులైన వారు ఈ తరుణంలో మాచే చేయబడు తీర్మానములు మొదలగు విషయములు, మధ్యదళారీలకు అప్పగించకుండా, దయతో తామే సావధానముగా విని, మా బీద హరిజనుల పురోభివృద్ధికి తోడ్పడగలరని ఆశించుచున్నామన్నారు.

అనంతరము ప్రజాసంక్షేమ సంఘ అధ్యక్షులు ప్రసంగిస్తూ వెనుకబడిన తరగతుల వారందరు ఐకమత్యముతో కృషిజేస్తూ ప్రతిభావంతులై దేశసౌభాగ్యముకొరకు సేవజేయాలని ఆశిస్తూ శక్తివంచన లేని సహాయము చేయుటకు ప్రయత్నించగలమన్నారు.

ప్రభుత్వపు గ్రాంట్లు పొందుతూ, ప్రైవేటు యాజమాన్యమున లోప భూయిష్ఠముగా నడుపబడుచున్న అనధికారులు నెలకొల్పుచున్న దుర్భర స్థితులను పరిశీలించుటకు యొక విచారణ సంఘమును ప్రభుత్వము వారు నియమించవలసినదిగా యీసభవారు రాష్ట్రప్రభుత్వము వారిని అభ్యర్థిస్తూ తీర్మానించినారు.

ఆంధ్రప్రభుత్వముచే గుర్తించబడిన హరిజనాభ్యుదయ, ఆర్థిక సహాయములను న్యాయమార్గములో మంజూరి చేయవలసినదిగా యీ సభవారు ఆంధ్రప్రభుత్వమునకు కోరుతూ తీర్మానించినారు.

దేవరకద్ర బ్లాక్ లోయున్న అన్ని గ్రామములయొక్క బీదహరిజనులకు చెందవలసిన సహాయములను త్వరలో అందరు బీద హరిజనులకు చెందునట్లు చేయుటకుగాను కోరుతూ యీ సభవారు తీర్మానించినారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రదేశ్ విభజన సంక్షేమ మండలి, సంక్షేమ సంఘం నియమించినందుకు యీ సభవారు తమహర్షమును వెలిబుచ్చుచూ ఆ సంస్థలలో మా హరిజన కాంగ్రెస్ సంఘాలకు కూడ ప్రాతినిధ్యము యివ్వవలసినదిగా యీ సభవారు ఆంధ్రప్రభుత్వమును అభ్యర్థిస్తూ తీర్మానించినారు.

వెర్వోర్డ్ - దాగ్‌చర్చలు

వచ్చే నెలలో లండన్‌లో

న్యూయార్క్, ఏప్రిల్ 20

కామన్వెల్తు ప్రధానుల సమావేశం తదనంతరం లండన్‌లో ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి డాగ్ హామర్‌షెల్డు దక్షిణాఫ్రికా ప్రధాని డా॥ హెండ్రిక్ వెర్వోర్డు, విదేశాంగ మంత్రి ఎరిక్‌లోలతో జాతి విద్వేష విధానాన్ని గురించి సమాలోచనలు జరుపుతాడని నిన్నఇక్కడ ప్రకటించబడింది.

ఈ చర్చల అనంతరం జులై లేదా ఆగస్టు నెలలో హామర్‌షెల్డు దక్షిణాఫ్రికాకు వెళ్తాడు.

జాగీర్ అడ్మినిస్ట్రేటర్ కార్యాలయం

హైద్రాబాద్, ఏప్రిల్ 20

1960 ఏప్రిల్ 1వ తేదీనుండి జాగీర్ అడ్మినిస్ట్రేటర్ కార్యాలయగడువును ఒక సంవత్సరముపాటు తాత్కాలికముగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పొడిగించినది. జాగీరు అడ్మినిస్ట్రేటర్‌తోపాటు 4 గురు గజిటెడ్, 86 గురు నాన్‌గజిటెడ్ ఆఫీసర్లు మరియు 26 గురు తదితర ఉద్యోగులు ఇందులో పనిచేస్తున్నారు. 31 మార్చి 1961 నాటికి పనిపూర్తగుటకు సర్వప్రయత్నము చేయవలసినదిగా ప్రభుత్వము జాగీర్ అడ్మినిస్ట్రేటర్‌ను ఆదేశించినది.

రాజకీయ బాధితులకు భూములు

ప్రత్యేకోద్యోగి నియామకానికి అభ్యర్థన

హైద్రాబాద్, ఏప్రిల్ 20

ఆంధ్ర రాజకీయ బాధితుల కన్వీనర్ శ్రీ కారంచేటి విశ్వనాథం యిటుల తెలుపుచున్నారు:

"వివిధ జిల్లాలయందు 1082 మంది రాజకీయ బాధితులకు భూములు పట్టాలు యీయవలసి యున్నట్లు ప్రభుత్వ సమాధానములవలనతెలియుచున్నది.

వ్యవసాయ యోగ్యము గాని, ఎందుకు పనికిరాని భూములు యీయబడగా కృష్ణా జిల్లా వగైరా ఆ భూములు వదలుకొనిన 110మందిగాని గుంటూరుజిల్లాలో అల్లూరు, నిజాంపట్నం బ్లాకులోయీయవలసియున్న 100మందిగాని, యిచ్చిన భూములు రద్దుపరచి యింతవరకు ఎచటను యీయబడని 125మంది గాని కొంత భూమి యిచ్చి, మరికొంత భూమి యీయవలసియున్న నుమారు 1200 మందికి పైగా యున్న వారుగాని ప్రభుత్వ ప్రకటనలో చేరియుండలేదు. (మెత్తము 2567). గత 6 మాసముల నుండి యు 60 మందికిగూడ పట్టాలు యీయబడకుండుటను గమనించి మేనెలాఖరుకు పరిష్కరించవలసినదిగా యీయబడిన తమ ఆర్డర్లు ఎంతవరకు అమలు జరుగగలవో ప్రభుత్వం ఆలోచించవలయును.

ఏనాడో యీయబడిన భూములు, అర్హరహితమైన కారణములతో యీనాడు కొందరికి రద్దుపరచుట గూడ జరుగుచున్నది.

ప్రత్యేకాధికారములతో ప్రత్యేకోద్యోగిని నియమించి భూముల సమస్య శీఘ్రముగా పరిష్కరించవలసిన అవసరము అనేకసార్లు పేర్కొనబడినది."

రెండువేల జనాభాకొక ఆయుర్వేద వైద్యుడు

తాలూకాకొక చికిత్సా కేంద్రం, రాష్ట్రంలో నాలుగు ఆయుర్వేద జనరల్ ఆస్పత్రులు కావాలని మెమోరాండం

విజయవాడ, ఏప్రిల్ 20

"ఆయుర్వేదము- భారత జాతీయ వైద్యశాస్త్రము. మానవుని ఆరోగ్య సంరక్షణతోబాటు శీలమునుకూడా పెంపుదల చేయుశాస్త్రము. వ్యాధి రాకుండ జేయుట - వ్యాధులను నయము చేయుట-ఆరోగ్యమును సంరక్షించుట-లక్ష్యముగా గల శాస్త్రమాయుర్వేదము. ఆరోగ్యమనగా-బాహ్యారోగ్యము మాత్రమేగాదు. శరీరేంద్రియ సత్వాత్మల ప్రసన్నత్వం కలిగి యుండినచోగాని అది ఆరోగ్య మనబడదు. శరీరేంద్రియ సత్వాత్మల ప్రసన్నత్వమనగా— యీర్ష్య,క్రోధ, మద, మాత్సర్య, ద్వేష, అసూయలు లేకుండ యుండుటయే. రాజసిక తామసిక ప్రవృత్తికలిగి యుండుట కూడా వ్యాధులేనని ఆయుర్వేద సిద్ధాంతము." అని ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలివారు ఇటీవల రాష్ట్ర పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుకు ఇక్కడ ఒక మెమోరాండము సమర్పించినప్పుడు పేర్కొన్నారు.

శారీరకమయిన జ్వరము, క్షయ, కాస, శ్వాస, అతిసారము, కుష్ఠు మున్నగు వ్యాధులతోబాటు, మానసికమయిన వ్యాధులనుకూడా పరిమార్చు శాస్త్ర మాయుర్వేదము. ఇట్టి శాస్త్రమునకు ప్రభుత్వ స్థాయిలో జరుగవలసిన సహాయ మేమియూ జరుగుటలేదు. అని ఆ మెమోరాండములో తెలుపబడింది.

నేడు ప్రజలలో వ్యాధులు పెచ్చరిల్లుటకు కారణము - సక్రమాహార సేవన, స్వాస్థ్య సంరక్షణ కానుసరణ విధానములు తెలియక పోవుటయే కారణము. ఆయుర్వేదమున "స్వస్థ వృత్తమని" యొకభాగము గలదు. ఇందు ఉదయము లేచినది మొదలు రాత్రి పండుకొనువరకు ఏ విధానముల ననుసరించిన ఆరోగ్య సంరక్షణ జరుగునో, కాలాన్నిబట్టి, ఋతువునుబట్టి ఎట్టి ఆహారాచార విహారములు అనుసరించిన వ్యాధులు పొడసూపక-ఆరోగ్య జీవనమును గలిగియుందురో విపులీకరింపబడి యున్నవి. ఈ సూత్రములను అనుసరించినవాడు- ఆరోగ్యముతోబాటు శీలముకూడా పెంపుదల కాగలదు.

కావున ఫిర్కా డెవలప్ మెంటు, సమాజ వికాసాభివృద్ధి కేంద్రములలో ఆయుర్వేద ఆరోగ్య ప్రచారము-సునిశిత విద్వద్వైద్యులచే జరిపించుమని యీ మెమోరాండములో అర్థించ బడింది.

పాఠశాలలో కనీసము ఒకపీరియడ్ యైనా పండితులైన ఆయుర్వేద వైద్యులచే ఆరోగ్య సంవర్ధక సూత్రముల ప్రబోధించుటకు యేర్పాటు చేయవలసినదనీ ఇందుకు "ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేదమండలి" ప్రభుత్వానికి సహకరించుటకు సిద్ధముగా నున్నదనీకూడా పేర్కొనబడింది.

ఆయుర్వేద శాస్త్రానుసారముగా చికిత్సలు జరిపించినవాడు కోట్లాది రూప్యముల ధనవ్యయముచ్యాధులకు గానుశాపవరములేకపోవుటయేగాక -వ్యాధులకు చికిత్సను పాశ్చాత్య వైద్య విధానమువలన ధనవంతులే తప్ప యితరులు పొందరాని దుస్థితి లేకుండ పోవును. ఈ వ్యాధి తుల మరణసంఖ్యను తప్పించ వీలుపడును. కావున- ఆంధ్రదేశములో కనీసము నాలుగు ఆయుర్వేద చికిత్సా కేంద్రములను (జనరల్ ఆస్పిటల్స్) స్థాపించ గోరుచున్నాము. సత్వాంగ పౌష్టవమయిన ఆయుర్వేద చికిత్స వాటిలో లభ్యపరుప గోరుచున్నాము. తాలూకాకు ఒకటివంతున ఆయుర్వేద చికిత్సాశాలలను ఆంధ్రప్రదేశ్ అంతటా స్థాపింప గోరుచున్నాము. ప్రతిరెండు వేల జనాభాకు ఒక ఆయుర్వేద వైద్యుని చికిత్సకునిగా యేర్పాటు చేసి ఆయుర్వేద చికిత్స చేయుటకు తగు ఆర్థిక సహాయము చేయగోరుచున్నాము అని ఆ మెమోరాండము ద్వారా అర్థింపబడింది.

ఆయుర్వేద శాస్త్రము సర్వాంగ పౌష్టవముగా రూపొందబడవలయునన్న సర్వాంగ శోధితమైన ఆయుర్వేద కళాశాలలు దేశమువ స్థాపింపబడవలయును. ఇట్టి కళాశాలలను ఆంధ్రప్రదేశమున కనీసము నాలుగింటైనా స్థాపించ గోరుచున్నామనీ ఇప్పుడు ప్రత్యేకముగా వ్యక్తులు ఆ సంస్థలు నడుపుచున్న ఆయుర్వేదకళాశాలలను ప్రభుత్వము స్వాధీనము చేసుకొని నడిపించ గోరుచున్నామనీ కూడా తెలుపబడింది.

ఆంధ్రాయుర్వేద చట్టము ప్రకారము ప్రభుత్వము డా॥ లక్ష్మీపతిగారి అధ్యక్షతన యేర్పరిచిన బోర్డు ఆయుర్వేదమున కెట్టిరీతిన ప్రాతినిధ్యము వహించవలాని సంకల్ప చైద్యులు, ఆయుర్వేద విజ్ఞాన శూన్యులలో నిండియున్నదని ఆరోపించబడింది. ఆబోర్డు రద్దుచేసి క్రొత్తబోర్డు యేర్పాటు చేయవలసినదిగా ఆంధ్ర ప్రాంతము నందలి వైద్యులు వేయుమంది ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా-యెట్టిప్రయోజనము సిద్ధించలేదని ఇందులో పేర్కొనబడింది. ఆయుర్వేదశాస్త్రము ఆయుర్వేద పండితుని పైనేలాఫీసరుగా నియమించాలని కూడా కోరబడింది.

సున్నపురాతి ట్రక్కు బోల్తాపడిముగ్గురిమృతి

రాయపూర్, ఏప్రిల్ 20

సున్నపు రాతితోనున్న ఒకట్రక్కు తిరుగబడిన ఫలితంగా నిన్న విలాయ్ రోడ్డులో ముగ్గురు చనిపోయారు, మరి ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.

ఆ ట్రక్కు వందిని గనుల ప్రాంతం నుండి విలాయ్ ఉక్కు ఫ్యాక్టరీకి సున్నపు రాతిని తీసుకొని వెడుతుండగా యీప్రమాదం జరిగింది. గాయపడిన వారిని ఆసుపత్రిలో చేర్చారు.

రహస్య స్థాయిలో నెహ్రూ-చౌ చర్చలు ప్రారంభం

కాగితాలు సిద్ధపరచుకొని భారత అధికార్లు విడిగా సన్నద్ధం : చౌ రాజఘాట్ సందర్శన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

భారతప్రధాని శ్రీ నెహ్రూ, చైనా ప్రధాని చౌఎన్‌లైల మధ్య సరిహద్దువివాదపు ప్రథమదశ చర్చలు సరిగా ఉదయం 11-10 లకు ప్రధాని బసలో ప్రారంభమయి, 1-10 వరకూ కొనసాగినవి.

ప్రధాని బస మొదటి అంతస్తులోని గదిలో రహస్యంగా ఇరువురు ప్రధానులూ చర్చలు ప్రారంభించినప్పుడు యీ చర్చలకుగాను వీరిరువురుకూ సహాయకులుగా ఎవరూ హాజరు కాలేదు. చర్చలు రహస్యంగా జరిగాయి.

